WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9618907705
navataramtelugudaily@gmail.com

# నవతరం

తెలుగు దినపత్రిక

ప్రచురణ కేంద్రం: హైదరాబాద్ , రాజమండ్రి | సంపుటి : 12 | సంచిక : 302 బుధవారం 04-3-2026 | పేజీలు : 4 | వెల : 5-00

# ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేయాలి

**విద్యావ్యవస్థలో మార్పులపై ప్రజలకు అవగాహన**
**99 రోజుల కార్యాచరణలో అందరూ భాగస్వామ్యం కావాలి**
**ఈ 99 రోజులు కలెక్టర్లు జిల్లా వీడి రావద్దు**
**మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సకాలంలో బిల్లుల చెల్లింపు**
**గ్రామస్థాయి నుంచి ప్రజాప్రతినిధుల భగస్వామ్యం ఉండాలి**
**కలెక్టర్ల సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన ఆదేశాలు**

హైదరాబాద్,**నవతరం**
రాష్ట్రంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశిం చారు. రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌పై లబ్దిదారుల అభిప్రాయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల న్నారు. సచివాల యంలో కలెక్టర్లతో సీఎం సమావే శమ య్యారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికపై కలెక్టర్లకు దిశా నిర్దేశర చేశారు. 99 రోజుల కార్యాచరణలో అందరి భాగస్వామ్యం ఉండాలని సీఎం పిలుపునిచ్చారు. గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం ఉండాలి. విద్యావ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ ఆస్పత్రులను మెడికల్ కాలేజీలతో అనుసంధానం చేయాలి. మధ్యాహ్న భోజనం ఏజెన్సీలకు ప్రతినెలా బిల్లులు చెల్లించాలని సీఎం అన్నారు. సచివాల యంలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని జిల్లాల కలెక్టర్లతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో అధికారులు, కలెక్టర్లకు పలు కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలు, పాలనా పరమైన సంస్కర ణలపై ఈ సందర్భంగా చర్చించారు. ప్రజలకు పాలనను మరింత చేరువ చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.మరోవైపు పలువురు కలెక్టర్లపై సీఎం సీరియస్ అయ్యారు. కొంత మంది కలెక్టర్లు జిల్లా హెడ్ క్వార్టర్ లో ఉండటం లేదన్నారు. బాధ్యతాయు తమైన పదవుల్లో ఉండి క్షేత్రస్థాయిలో అందుబాటులో లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించ డంలో జాప్యం జరగకూడదని స్పష్టం చేశారు. అలాంటి వారు తమ పని తీరు మార్చుకోవాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. 99 రోజుల పాటు జిల్లా విడిచి వెళ్లొద్దని ఆదేశించారు. ఈ గడువులోగా నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పాలనను పరుగులు పెట్టించాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశర చేశారు. 99రోజుల పాటు జిల్లాను విడిచి వెళ్లొద్దని సీఎం ఆదేశించారు. రాజధాని శివారు జిల్లాల కలెక్టర్లు.. సీఎస్ కె.రామకృష్ణారావు అనుమతి లేకుండా హైదరాబాద్ వస్తున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో వేగం పెంచే



లక్ష్యంతో ఈ నెల 6 నుంచి జూన్ 12 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరుతో 99 డేస్ యాక్షన్ ప్లాన్ అమలు చేయబోతోందన్నారు. జిల్లాల్లో బాగా పని చేసిన కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వబోతున్నట్లు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో తాజా మీటింగ్‌లో పనితీరు ఆధారంగా కలెక్టర్లకు సీఎం గ్రేడింగ్ ఇవ్వనున్నారని ఆశించిన మేరకు పని తీరు చూపని కలెక్టర్లకు దిశానిర్దేశర చేయబోతున్నట్లు తెలుస్తోంది.

# మూసీ ఒడ్డున భారీ అక్రమ నిర్మాణం

<u>నార్సింగ్‌లో నిర్మాణంలో ఉన్న వెంచర్ వద్ద ధర్న</u>
<u>కవిత ధర్నాను అడ్డుకున్న పోలీసులు</u>
<u>హైడ్రాకు అక్రమాలు కనిపించడం లేదా అని ప్రశ్న</u>



హైదరాబాద్,**నవతరం** : హైడ్రాకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ వెంచర్లు కనిపిం చడం లేదా అని తెలంగా ణ జాగృతి అధ్యక్షు రాలు కవిత ప్రశ్నించారు. నార్సింగిలోని ఓ వెంచర్ వద్ద స్థానికులతో కలిసి ఆమె ధర్నా చేస్తుండగా పోలీసులు అడ్డుకు న్నారు. ఆమెను అదుపులోకి తీసుకొని పోలీసు వాహనాల్లో తరలిస్తుండగా.. జాగృతి కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, జాగృతి కార్యకర్తల మధ్య తోపులాట చోటు చేసుకుంది. అంతకుముందు మూసి నది పక్కన నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌పై కవిత ఆరోపణలు చేశారు. మధ్యాహ్నం నుంచి ఆ వెంచర్ వద్దే బైఠాయించారు. సాయంత్రం సెల్‌ఫోన్ లైట్ల వెలుతురులోనే ధర్నా కొనసాగించారు.

# వైయస్ జగన్‌ను కలిసిన తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

తాడేపల్లి,**నవతరం**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్‌ను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తన కుమారుడి వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను వైయస్ జగన్‌కు అందజేసి, వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరారు. వైయస్ జగన్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వధూవరులకు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండైన దాంపత్య జీవితం గడపాలని ఆకాంక్షించారు.



# తడిసి మోపెడు అవుతున్న యుద్ధం ఖర్చు

<u>అమెరికా నెత్తిన భారీగా భారం పడడం ఖాయం</u>
<u>ఇప్పటికే 7వేల కోట్లు ఖర్చయినట్లు అంచనాలు</u>



# పశ్చిమాసియాలో

## కొనసాగుతున్న ఉద్రిక్తతలు



న్యూఢిల్లీ,మార్చి 3**నవతరం**
:ఇజ్రాయెల్, అమెరికా దాడులు.. ఇరాన్ ప్రతిదాడులతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు భారత్‌కు చెందిన ముగ్గురు మృతి చెందారు. ఈ పరిణామాల నడుమ ఒమన్, కువైట్, ఖతార్ పాలకులతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఆయా దేశాలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒమన్ సుల్తాన్ హైథమ్ బిన్ తారిఖ్, కువైట్ యువరాజు సభా అల్-ఖాలీద్ అల్-సభా, ఖతార్ ఎమిర్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీలతో ప్రధాని మోదీ (జెజీఽనిటసజీ ఒనీటబి) ఫోన్‌లో వేర్వేరుగా మాట్లాడారు. ఈ దేశాలపై దాడులను ఖండించారు. అక్కడి భారతీయుల క్షేమ సమాచారం గురించి ఆరా తీశారు. వారి భద్రత గురించి చర్చించారు. స్థిరత్వాన్ని పునరుద్ధరించాలని నేతలంతా ఏకాభిప్రాయానికి వచ్చారు' అని అధికార వర్గాలు తెలిపాయి.

# ఇంద్రకీలాద్రిపై 6నుంచి కుంభాభిషేకం

## సిఎం చంద్రబాబుకు ఆహ్వానం





విజయవాడ,మార్చి 3**నవతరం**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో ఈ నెల 6 నుంచి 8 వరకు కుంభాభిషేక మహోత్సవం జరగనుంది. ఈ మహోత్సవానికి రావాల్సిం దిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఆలయ అధికారులు ఆహ్వానం అందజేశారు. మంగళవారం దుర్గా దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, ఆలయ ఈవో శీనా నాయక్.. సీఎం క్యాంప్ కార్యాలయానికి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆహ్వానపత్రిక అందజేశారు. అర్చకులు స్వామివార్ల చిత్రపటం, ప్రసాదం అందజేసి.. సీఎంకు ఆశీర్వచనాలు అందించారు. అలాగే విజయవాడ ఇంద్రకీలాద్రిపై జరిగే కుంభాభిషేక మహోత్సవానికి మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వానం అందించారు అధికారులు. కుంభాభిషేకానికి రావాల్సిందిగా లోకేశ్‌కు దేవస్థానం అర్చకులు, పాలకవర్గం ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ తదితరులు పాల్గొన్నారు. గమ శాస్త్రాల ప్రకారం 12 ఏళ్లకు ఒకసారి ఇంద్రకీలాద్రిపై మహా కుంభాభిషేకం నిర్వహిస్తారు. ఈ మహా కుంభాభిషేక మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 6 నుంచి 8 వరకు మూడు రోజుల పాటు జరిగే మహా కుంభాభిషేకానికి భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉంది.

# హార్ముజ్ జలసంధి మూసివేత

2లో




# ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా

<u>ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించినట్లు ప్రచారం</u>
<u>కమేనీ కదలికలను గుర్తించి..పక్కాగా బాంబింగ్</u>



2లో

సంపాదకీయం

# హార్ముజ్ జలసంధి

## మూతతో ఆయిల్ తిప్పలు !

పిల్లికి చెలగాలటం..ఎలుకకు ప్రాణసంకటం అన్నది సామెత. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ చెలగాటంతో భారత్ సహా అనేక ప్రపంచ దేశాలకు ప్రాణసంకటంగా మారనుంది. ప్రధానంగా ఇంధన రవాణా బంద్ అయితే తట్టుకోవడం కష్టమే. ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయిల్ దాడులు మధ్యప్రాచ్యాన్ని ఉద్రిక్తతల్లోకి నెట్టాయి. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ మరణం తర్వాత ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఈ యుద్ధం కేవలం రెండు దేశాలకు మాత్రమే పరిమితం కాకుండా, గల్ఫ్ లోని యూఏఈ, సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, బహ్రెయిన్ వంటి దేశాలకు కూడా విస్తరించింది. ఇరాన్ ఈ దేశాల్లోని అమెరికన్ స్థావరాలపై మిస్సైల్స్, డ్రోన్లలో దాడులకు తెగబడుతోంది. దుబాయ్, దోహా,అబుదాబీ వంటి సిటీలపై దాడులు చేస్తోంది. ఇకపోతే హార్ముజ్ జలసంధి మూసివేత, చమురు రవాణాకు ఇబ్బందులు ఏర్పడనున్నాయి.

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసేసింది. ఇది భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలను తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. గల్ఫ్ నుంచి వచ్చే చమురు ఈ మార్గం ద్వారానే రావాల్సి ఉంటుంది. ప్రపంచంలోని రోజువారీ చమురు వినియోగంలో 20 శాతం ఈ హార్మ్యూజ్ జలసంధి నుంచే ప్రయాణిస్తుంటుంది.ఈ మార్గం గుండా వచ్చే చమురు ఎగుమతుల్లో 82 శాతం ఆసియాకు వెళ్తున్నాయి. ఇందులో భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా వాటా ఏకంగా 67 శాతం ఉంది. భారత్ ముడి చమురులో 90 శాతం చమురును మిడిల్ ఈస్ట్ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటుంది. ఇందులో 40 శాతం హార్మ్యూజ్ జలసంధి నుంచే వస్తున్నాయి. ఇరాక్ పై అమెరికా ఇజ్రాయిల్ దళాలు దాడుల నేపథ్యంలో హార్ముజ్ జలసంధి ద్వారా ఇంధన సరఫరా అంతరాయం కలిగే అవకాశంపై ఆందోళనలు వ్యక్తమవు తున్నాయి. ఈ మార్గంలో ఏ విధమైన సంక్షోభం తలెత్తినా భారతదేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశముందని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. భారతదేశం దిగుమతి చేసుకునే ముడి చమురులో 50 శాతానికి పైగా హార్ముజ్ జలసంధి ద్వారానే వస్తుంది. ఇది ముఖ్యంగా సౌదీ అరేబియా, ఇరాక్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, కువైట్, ఖతార్ నుంచి సరఫరా అవుతోంది. అదనంగా, భారతదేశ ఎల్ఎన్జీ దిగుమతుల్లో దాదాపు 60 శాతం, అలాగే ఎల్‌పిజి లో పెద్ద భాగం కూడా ఇదే మార్గం ద్వారా రవాణా అవుతోంది. ప్రపంచ వాణిజ్యాన్ని పర్యవేక్షించే సంస్థ 'కెప్లర్' గణాంకాల ప్రకారం, ఫిబ్రవరి 24 నాటికి రోజుకు సుమారు 2.6 మిలియన్ బ్యారెళ్ల చమురు హార్ముజ్ మార్గం ద్వారా భారతదేశానికి చేరింది. ప్రపంచ చమురు వాణిజ్యంలో సుమారు 20 శాతం, ఎల్ఎన్జీ వాణిజ్యంలో 30 శాతానికి పైగా ఈ జలసంధి ద్వారానే జరుగుతున్నందున, ఇక్కడి సంక్షోభం ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపే ప్రమాదం ఉంది. అమెరికా దాడుల ముప్పు నేపథ్యంలో శుక్రవారం ప్రపంచ చమురు ధరలు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు పెరిగాయి. ఒకే రోజులో 6 డాలర్ల పెరుగుదల నమోదైంది. బ్యారెల్‌కు రూ.10 పెరుగుదల చోటుచేసుకుంటే, భారతదేశం దిగుమతులపై సుమారు 140 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.1.27 లక్షల కోట్లు అదనంగా చెల్లించాల్సి వస్తుందని అంచనా. ఇప్పటికే దేశంలో ఇంధనం, వంటగ్యాస్ ధరల పెరుగుదల, ద్రవ్యోల్బణం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. హార్ముజ్ జలసంధిలో అంతరాయం ఏర్పడితే భారతదేశానికి గట్టి దెబ్బ అవుతుందని 'కెప్లర్' హెచ్చరించింది. దేశానికి అవసరమైన ముడి చమురులో దాదాపు 90 శాతం దిగుమతులపైనే ఆధారపడుతున్న నేపథ్యంలో, సరఫరా భద్రత కీలకంగా మారింది. రష్యన్ చమురు దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఇంధన భద్రతపై ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పిన వివరాల ప్రకారం, ఏదైనా సంక్షోభం తలెత్తితే భారత్ వద్ద 74 రోజులకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి. అయితే, మొత్తం పెట్రోలియం నిల్వల్ని 90 రోజులకు పెంచాలని కేంద్రం భావిస్తోంది. ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లోని భూగర్భంలోని గుహల్లో భద్రపరిచిన స్ట్రాటజిక్ పెట్రోలియం రిజర్వ్స్ సుమారుగా 9.5 రోజులకు సరిపోతుంది. దీనికి తోడు చమురు మార్కెటింగ్ కంపెనీల వద్ద అందుబాటులో ఉన్న ముడి చమురు, పెట్రోలియం ఉత్పత్తుల నిల్వ సామర్థ్యం సుమారుగా 67 రోజులకు సరిపడా ఉంది. ఒక బారెల్ ధర ఒక డాలర్ పెరిగితే భారత్ ఏడాదికి 1.4 బిలియన్ డాలర్లు అదనపు ఖర్చు భరించాల్సి వస్తుంది. దీనికి తోడు గ్యాస్ ధరలు కూడా పెరుగుతాయి. భారత్ తన అవసరాలకు అవసరమైన గ్యాస్‌లో 50 శాతం దిగుమతులపైనే ఆధారపడి ఉంది. ప్రస్తుతం, హార్ముజ్ జలసంధి మూతపడినా, రష్యన్ ఆయిల్ భారత్‌కు అందుబాటులో ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీనితోడు వెనిజులా ఆయిల్ కూడా భారత్ కొనుగోలు చేస్తోంది. ఇప్పటికప్పుడు భారత్‌కు వచ్చే ఇబ్బందులు లేవు, కానీ దీర్ఘకాలం హార్ముజ్ జలసంధి మూతపడితే మాత్రం చమురు ధరలు పెరిగే అవకాశ ఉంది. అంటే అమెరికా హెచ్చిరికలు చూస్తే మరో మూడునాలుగు రోజులు యుద్ధం కొనసాగే ప్రమాదం ఉంది. ఇరాన్ అంతు చూస్తామని ట్రంప్ హెచ్చరికలు చేస్తున్నారు. కాబట్టి ఇప్పట్లో మంటలు చల్లారేలా లేవు. పైగా యుద్ధం విస్తరిస్తోంది. లెబనాన్‌పై ఇజ్రాయిల్ దాడులకు దిగింది. హిజ్బుల్ లక్ష్యంగా చేస్తున్న దాడుల కారణంగా ఇది విస్తరించడమే తప్ప ఆగిపోతుంద నుకోవడానికి లేదు.

# తడిసి మోపెడు అవుతున్న యుద్ధం ఖర్చు

వాషింగ్టన్,మార్చి3 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' మొదలైన తర్వాత తొలి 24 గంటల్లో అగ్రరాజ్యం దాదాపు 779 మిలియన్ డాలర్లను అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.7వేల కోట్లు ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడుతున్నాయి. ఇదికాకుండా.. దాడులకు ముందే పలు యుద్ధ విమానాలు, నౌకలు, సైనిక బలగాలను అమెరికా పశ్చిమాసియాలో మోహరించింది. ఇందుకోసం అదనంగా మరో 630 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.5,700 కోట్లకు పైమాటే వెచ్చించి ఉండొచ్చని రక్షణరంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ' పేరుతో ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇప్పటివరకు వందల సంఖ్యలో లక్ష్యాలపై దాడులు చేశామని, టెహ్రాన్‌కు చెందిన 11 నౌకలను ధ్వంసం చేశామని యూఎస్ మిలిటరీ వెల్లడించింది. గగనతల, భూతల, సముద్ర దాడుల కోసం దాదాపు 20కి పైగా ఆయుధ వ్యవస్థలను అమెరికా వినియోగిస్తోంది. అయితే, ప్రస్తుతం దాడులు కొనసాగుతున్నందున.. ఈ ఘర్షణలకు అమెరికా వెచ్చించే ఖర్చెంతో ఇప్పుడే అంచనాకు రావడం కష్టమే. ప్రస్తుతం అమెరికా–ఇజ్రాయెల్ దళాల వద్ద ఈ వ్యవస్థలు పరిమిత సంఖ్యలోనే ఉన్నాయి. అగ్రరాజ్యం కొన్నింటిని ఉక్రెయిన్‌కు పంపించింది. మరికొన్ని ఆసియా, ఇండో–పసిఫిక్ ప్రాంతంలో మోహరించాయి. అందువల్ల ఆయుధ వ్యవస్థలను నష్టపోవడం ఆందోళనకరమే' అని అమెరికా మేధో సంస్థ స్టిమ్సన్ సెంటర్‌లో పనిచేసే సీనియర్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. కాగా.. 2023 అక్టోబరు 7న జరిగిన హమాస్ దాడి తర్వాత నుంచి ఇజ్రాయెల్‌కు అమెరికా 21.7 బిలియన్ డాలర్ల విలువైన సైనిక సాయాన్ని అందించినట్లు బ్రౌన్ యూనివర్సిటీ అధ్యయనం వెల్లడించింది. ఇది కాకుండా.. యెమెన్, ఇరాన్, పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు మద్దతుగా అమెరికా సాగిస్తోన్న ఆపరేషన్ల కోసం మరో 9.65 బిలియన్ డాలర్ల నుంచి 12.07 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోంది

. ఇవన్నీ కలిపి చూస్తే.. రెండేళ్లకు పైగా పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వల్ల అమెరికాకు ఇప్పటివరకు అయిన ఖర్చు 31.35 బిలియన్ డాలర్ల నుంచి 33.77 బిలియన్ డాలర్ల అంటే దాదాపు రూ.3.1 లక్షల కోట్లకు పైమాటే. ఇప్పుడు ఇరాన్ ఘర్షణలు మరింతకాలం కొనసాగితే.. ఈ ఆర్థిక భారం మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.సెంటర్ ఫర్ న్యూ అమెరికన్ సెక్యూరిటీ గణాంకాల ప్రకారం.. యూఎస్ఎస్ గెరాల్డ్ ఆర్ ఫోర్డ్ వంటి యుద్ధ విమాన వాహకనౌకను నిర్వహించాలంటే రోజుకు 6.5 మిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.59 కోట్లు చొప్పున ఖర్చవుతుందట. అమెరికా–ఇరాన్ మధ్య సుదీర్ఘకాలంగా ఉన్న శత్రుత్వం గతవారం నుంచి మరింత ముదిరింది. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై అగ్రరాజ్యం విరుచుకుపడటంతో పశ్చిమాసియా లో యుద్ధ జ్వాలలు చెలరేగాయి. ఈ ఉద్రిక్తతలు నానాటికీ మరింత తీవ్రంగా మారుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం నాలుగైదు వారాలు కొనసాగొచ్చు అని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అంటే సుదీర్ఘ కాల ఘర్షణలకు వాషింగ్టన్ సిద్ధమవుతో ందా? అలాగైతే ఈ యుద్ధం వల్ల అమెరికాపై పడే భారమెంత అన్న భయాలు కలుగుతున్నాయి. ఇవిగాక, యుద్ధంలో ధ్వంసమైన ఆయుధ పరికరాల నష్టం అదనపు భారమే. ఈ ఘర్షణల సమయంలో కువైట్‌లో అమెరికాకు చెందిన మూడు యుద్ధ విమానాలు కూలిపోయాయి. ఫ్రెండ్లీ ఫైర్ లో భాగంగానే అవి కూలినట్లు అగ్రరాజ్యం చెబుతున్నా.. ఆర్థిక స్థిరత్వం, సాంకేతికతపరంగా ఇది ఆందోళనకర అంశమే. ఖర్చు పరంగా చూస్తే అమెరికాకు పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే అగ్రరాజ్య రక్షణ బ్జడెట్ ప్రస్తుతం ట్రిలియన్ డాలర్ల పైనే ఉంది. ఇప్పుడు దానిని 1.5 ట్రిలియన్ డాలర్ల వరకూ పెంచే అవకాశం ఉంది. కానీ, సమస్య ఏంటంటే ఘర్షణల్లో అమెరికా ఆయుధాలను కోల్పోవడమే. ఉద్రిక్తతలు నిరవధికంగా కొనసాగితే క్షిపణులను అడ్డుకునే వ్యవస్థలు పనిచేయడం కష్టం.


# ఖమేనీ హత్య కోసం ఇజ్రాయిల్ నిరంతర నిఘా

వాషింగ్టన్,మార్చి3 ఆధునిక యుద్ధవిద్యలో ఇప్పుడు పక్కాగా సమాచార సేవకరణ, దానిని అమలు పర్చడంలో అమెరికా–ఇజ్రాయెల్ విజయం సాధించాయని విదేవీ వార్తా సంస్థలు చెబుతున్నాయి. ముఖ్యంగా పక్కా ప్లాన్‌తో దాడుల్లో ఇరాన్ సుప్రీంలీడర్ ఖమేనీ అంతమొందించడం సంచలనం సృష్టించింది. ఖమేనీ ఎక్కడ ఉంటారు..? ఎవరిని కలుస్తున్నారు..? ఇతరులతో ఎలా కమ్యూనికేట్ అవుతారు..? తన ప్రాణానికి ఏదైనా హాని ఉంటే ఎక్కడికి వెళ్తారన్న ప్రతి విషయాన్ని యూఎస్, ఇజ్రాయెల్ నిఘా వర్గాలు సునిశితంగా అధ్యయనం చేశాయని వెల్లడించాయి. ఆయనతో సమావేశమయ్యే రాజకీయ, మిలిటరీ ఉన్నతాధికారుల్ని కూడా ట్రాక్ చేసినట్లు తెలుస్తోంది. మాకు జెరూసలెం గురించి ఎంత తెలుసో.. టెహ్రాన్ గురించి కూడా అంతే బాగా తెలుసు అని ఆ వర్గాలు పేర్కొనడం గమనార్హం. ఎప్పటికప్పుడు సేకరించిన సమాచారాన్ని ఒక క్రమంలోకి తీసుకువచ్చేందుకు ఇజ్రాయెల్ ఏఐ టూల్స్, అల్గారిథమ్స్‌ను ఉపయోగించిందని అంటున్నారు. కొన్నేళ్లక్రితమే సుప్రీంలీడర్‌ను తమ టాగ్గంట్‌లో పెట్టుకొన్న ఇజ్రాయెల్.. ఆయన కదలికలను పసిగట్టేందుకు ఇరాన్ ట్రాఫిక్ కెమెరా నెట్‌వర్క్, మొబైల్ ఫోన్ సిస్టమ్స్‌ను హ్యాక్ చేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. రాజధాని నగరం టెహ్రాన్‌లోని అన్ని ట్రాఫిక్ కెమెరాలు ఏళ్లపాటు హ్యాకింగ్‌కు గురయ్యాయని ఇజ్రాయెల్ నిఘా విభాగంలో పనిచేసిన అధికారులు వెల్లడించారు. ఆ ఫుటేజీని ఎప్పటికప్పుడు ఎన్‌క్రిప్ట్ చేసి, స్వదేశానికి తెప్పించుకున్నట్లు పేర్కొన్నారు. టెహ్రాన్‌లోని పెస్టర్ స్ట్రీట్ సమీపంలోని సుప్రీంలీడర్‌కు చెందిన కాంపౌండ్‌లో రోజూవారీ కార్యకలాపాలను, ఖమేనీ వ్యక్తిగత భద్రతా సిబ్బంది వాహనాలను పార్క్ చేసిన ప్రదేశాలను ఒక కెమెరాతో నెతన్యాహు ప్రభుత్వం నిత్యం గుర్తించేదని ఆ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఇక, ఈ ఫిబ్రవరి 28న కూడా అత్యంత కచ్చితత్వంతో ఖమేనీని టార్గెట్ చేయడానికి ఈ డేటానే ఉపయోగపడింది. ఇరాన్‌లో ప్రతి శుక్రవారం ప్రభుత్వ సెలవుదినం. ఖమేనీ ప్రతీ వారం ప్రారంభం రోజున శనివారం తన అధికారిక నివాసంలో కీలక ప్రభుత్వ పెద్దలు, సైనిక ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించేవారు. టెహ్రాన్ నగర నడిబొడ్డులోని ఒక ప్రభుత్వ ప్రాంగణంలో ఇరాన్ అత్యున్నత స్థాయి అధికారుల సమావేశం ఉంటుందని

ఇజ్రాయెల్ తెలుసుకొని దాడి చేసింది. ఈ వ్యవహారంలో అమెరికా నిఘా సంస్థ సీఐఏ ఇచ్చిన సమాచారం కూడా కీలకమైంది. ఇదిలాఉంటే.. శనివారం ఇజ్రాయెల్–యూఎస్ఏ చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో ఇరాన్‌పై సైబర్ దాడులు కూడా జరిగాయని జెరూసలెం పోస్ట్ వెల్లడించింది. అత్యంత కీలకమైన మౌలిక సదుపాయాలతో పాటు సెక్యూరిటీ కమ్యూనికేషన్ సిస్టమ్స్, అధికారిక మీడియా సంస్థల సైట్లు హ్యాక్ అయ్యాయి. దాంతో ఇంటర్నెట్ కనెక్టివిటీ పడిపోయిందని ఆ మీడియా కథనం పేర్కొంది. ఇరాన్ ప్రతిదాడుల సామర్థ్యాన్ని దెబ్బతీసేందుకే ఈ సైబర్ అటాక్ చేసినట్లు తెలుస్తోంది.

# విరుచుకు పడుతున్న ఇరాన్


బహ్రెయిన్‌లో యూఎస్ ఎయిర్‌బేస్ ధ్వంసం



టెహ్రాన్,మార్చి3 పశ్చిమాసియాలో తాజా ఘర్షణలు నాలుగో రోజుకు చేరాయి. ఇజ్రాయెల్–అమెరికా, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతోంది. బహ్రెయిన్‌లోని షేక్ ఇసా ప్రాంతంలోని అమెరికా ఎయిర్‌బేస్‌ను ధ్వంసం చేశామని మంగళవారం ఇరాన్ ప్రకటించుకుంది. డ్రోన్లు, క్షిపణులతో కమాండ్ సెంటర్, కేంద్ర కార్యాలయాన్ని దెబ్బతీశామని వెల్లడించింది. 20 డ్రోన్లు, మూడు క్షిపణులతో టా÷–గ్గ÷ట్లను ఢీకొట్టాం. దాంతో ఆ ప్రాంతంలో ఇంధనాన్ని నిల్వ చేసే ట్యాంకులకు మంటలు అంటుకొని ఆ ప్రాంతమంతా పొగ అలముకుందని ఇరాన్ వెల్లడించింది. మరోవైపు ఇజ్రాయెల్‌లోని రమాత్ డేవిడ్ ఎయిర్‌బేస్‌పై దాడి జరిగినట్లు హెజ్‌బొల్లా ప్రకటించింది. రాడార్ కేంద్రాలు, కంట్రోల్ రూమ్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. అందుకోసం డ్రోన్ల గుంపును పంపినట్లు పేర్కొంది. ఇదిలాఉంటే.. బీరుట్ దక్షిణ ప్రాంతాల్లోని ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ హెచ్చరికలు చేసింది. ఎరుపు రంగు మార్కింగ్‌లో ఉన్న భవనాలు, ఆ పక్కనే ఉన్న ఇళ్లను తక్షణమే ఖాళీ చేయాలి. కనీసం 300 మీటర్లు దూరంగా వెళ్లండి. ఆ భవనాలన్నీ హెజ్‌బొల్లా స్థావరాలకు దగ్గర్లో ఉన్నాయని ఇజ్రాయెల్ పేర్కొంది.


# హార్ముజ్ జలసంధి మూసివేత

టెహ్రాన్,మార్చి3 పశ్చిమాసియాలో ఘర్షణ వాతావరణం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికే ముడిచమురు ధరలు పెరుగుతుండగా.. ఇరాన్ ఇచ్చిన వార్నింగ్ మరింత ఆందోళనకు దారితీస్తోంది. హార్ముజ్ జలసంధి ని మూసివేశామని, నౌకలు దానిని దాటడానికి ప్రయత్నిస్తే నిప్పు పెడతామని హెచ్చరించింది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్, నౌకాదళ సిబ్బంది ఆ పని చేస్తారని ఇరాన్ హెచ్చరించింది. హార్ముజ్ జలసంధిని మూసివేశామని, ఆ జలసంధి గుండా వెళ్లేందుకు ప్రయత్నించే ఏ నౌకపైనైనా కాల్పులు జరుపుతామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ ఇన్ చీఫ్ సీనియర్ సలహాదారు ఇబ్రహీం జబారీ ప్రకటించారు. నౌకలు ఈ జలసంధిని దాటడానికి ప్రయత్నిస్తే దాడి చేస్తామని ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ పేర్కొన్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. ప్రపంచ ఆయిల్ రవాణాలో ఐదవ వంతు ఈ జలసంధి ద్వారానే సరఫరా అవుతుంది. దీంతో ఈ చర్య చమురు ధరలు పెరిగే అవకాశం ఉందని కెప్లర్ గణాంకాలు హెచ్చరించిన సంగతి తెలిసిందే. హోర్ముజ్.. ప్రపంచ ఇంధనానికి జీవనాడి వంటిది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదోవంతు రవాణా అవుతోంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయం అయినా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజ లాడిస్తుంది. ఈ మార్గం నుంచి వచ్చే



చమురు, ఎల్ఎన్జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ఇంతటి కీలకమైన జలసంధి మూసుకుపోతే.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. ఇప్పటికే ఆ ప్రభావం కనిపిస్తోంది. చమురు ధరలు భగ్గుమంటు న్నాయి. కాగా.. అమెరికా–ఇజ్రాయెల్ దాడుల్లో తమ సుప్రీంనేత ఖమేనీ మృతి చెందడంతో ఇరాన్ రగిలిపోతోంది. ఈ నేపథ్యంలోనే హోర్ముజ్‌ను మూసివేసినట్లు ప్రకటించింది. డేటా అండ్ అనలిటిక్స్ సంస్థ కెప్లర్ గణాంకాల ప్రకారం.. సుమారు 150 ఆయిల్ ట్యాంకర్లు ఇప్పటికే ఈ హోర్ముజ్ నుంచి వెళ్లేందుకు ఎదురుచూస్తున్నాయి. మరోవైపు హోర్ముజ్ తూర్పువైపున 60 ట్యాంకర్లు వేచిచూస్తున్నాయి. ఇదిలాఉంటే, ఫిబ్రవరి మధ్యలో సైనిక విన్యాసాల కోసం జలసంధిలో కొంతభాగాన్ని ఇరాన్ మూసివేయగా.. అప్పుడు చమురు ధరలు 6 శాతం మేర పెరిగాయి.

# వెంకమ్మ చెరువు కాలువపై కబ్జా కత్తి




- ఇరిగేషన్,రెవెన్యూ అధికారుల ముడుపుల మౌనం
- జవాబుదారీతనం లేదు ఇరిగేషన్ శాఖ అది ఊటకాలువ అంటూ బాధ్యత నుండి తప్పించుకోవడం మీ అసమర్థత కాదా?
- రెవెన్యూ అధికారుల కాలయాపన, సర్వేయర్ వచ్చేదెప్పుడు? కబ్జా ఆగేది ఎప్పుడు? 15 రోజులుగా ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు
- నక్షా సాక్షిగా అన్యాయం, రికార్డుల్లో కాలువ ఉంది.. క్షేత్రస్థాయిలో కబ్జాదారుడి గుంతలు ఉన్నాయి. అధికారుల కళ్ళకు గంతలు ఉన్నాయి
- బహిరంగంగా కాలువను జెసిబిల సహాయంతో పూడ్చుతున్నా చర్యలు శూన్యం
- దీని వెనుక ఉన్న అసలు రహస్యం ఏమిటి? రైతుల- ఆవేదన అధికారుల వెక్కిరింత
- సాగునీటి కాలువను మూసేస్తుంటే చూస్తూ ఊరుకుంటామా? ఉన్నత అధికారులు స్పందించాల్సిందే

""పత్రికల్లో చక్కెర్లు కొడుతున్నా అధికారులు సమాధానం దాటవేస్తున్నారంటే సామాన్య రైతు పరిస్థితి ఏమిటి? ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన మీ జీతాలు ప్రజల పన్నుల నుండే వస్తున్నాయని మర్చిపోయారా? కబ్జాదారుడికి అండగా నిలుస్తున్న ఆ అదృశ్య హస్తం ఎవరిది?""

ఖమ్మం భద్రాద్రి (నవతరం ప్రతినిధి):
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండలం, ఊట్లపల్లి గ్రామ సమీపాన ఉన్న వెంకమ్మ చెరువు ఇప్పుడు కబ్జా కోరల్లో చిక్కుకుంది. ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన అధికారులే బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ, ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ కాలయాపన చేస్తుండటంపై స్థానికంగా సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఏమిటా వివాదం?
వెంకమ్మ చెరువు కింద మూడు ప్రధాన కాలువలు ఉండగా, అందులో ఒక కాలువ ఉనికిని ఇరిగేషన్ అధికారులు పూర్తిగా విస్మరిస్తున్నారు. అది అసలు ఇరిగేషన్ పరిధిలోకి రాదని, కేవలం "ఊట కాలువ" మాత్రమేనని సాకులు చెబుతూ రెవెన్యూ అధికారుల




వైపు వేలెత్తి చూపుతున్నారు. మరోవైపు, రెవెన్యూ అధికారులు మాత్రం "నక్షాలో ఉన్న కాలువ గురించి ఇరిగేషన్ అధికారులకు తెలియదా?" అంటూ ఎదురుదాడికి దిగుతున్నారు.

కబ్జాదారుడికి అధికారుల అభయహస్తం?
ఒకవైపు అధికారుల మధ్య ఫైళ్ల యుద్ధం నడుస్తుంటే, మరోవైపు కబ్జాదారుడైన రైతు జెసిబిల సహాయంతో యథేచ్ఛగా కాలువను పూడ్చివేసి, పెద్ద పెద్ద గుంతలు (కొత్త కోతలు) తవ్వుతూ ప్రభుత్వ స్థలాన్ని తన సొంతం చేసుకుంటున్నాడు.

15 రోజులుగా సామాన్యులు మొరపెట్టుకుంటున్నా, పత్రికా ప్రతినిధులు వివరణ కోరుతున్నా అధికారుల్లో చలనం లేకపోవడం వెనుక అర్థమేమిటి? కబ్జాదారుడి నుండి అందిన "ముడుపుల" బలమే అధికారుల మౌనానికి కారణమా?

అధికారుల తీరుపై కొన్ని సూటి ప్రశ్నలు
ఇరిగేషన్ శాఖకు: నక్షాలో ఉన్న కాలువను 'ఊట కాలువ' అని ముద్ర వేసి బాధ్యత నుండి తప్పించుకోవడం మీ అసమర్థత కాదా?
రెవెన్యూ శాఖకు: సర్వేయర్‌ను పంపిస్తామని కాలయాపన చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో కబ్జాను అడ్డుకోవడానికి మీకు అడ్డు పడుతున్న శక్తులెవరు?
ప్రభుత్వానికి: బహిరంగంగా ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుంటే, అధికారులు 'బంతిని' ఒకరి కోర్టులోకి ఒకరు నెట్టుకోవడం చూస్తుంటే ఇది వ్యవస్థ లోపమా లేక కుమ్మక్కా?







ఇకనైనా మేల్కొంటారా?
ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు కబ్జాదారులకు కొమ్ముకాస్తే, సామాన్య రైతులకు సాగునీరు అందక ఆత్మహత్యలే శరణ్యం అవుతాయి. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, కబ్జాకు గురైన కాలువను పునరుద్ధరించడమే కాకుండా, విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.


## ప్రభుత్వ భూములే వీరి టార్గెట్

### కూల్చివేతలకు వెనుకాడుతున్న రెవెన్యూ అధికారులు...?



దుండిగల్, నవతరం: మేడ్చల్ జిల్లా దుండిగల్ మండల పరిధిలోని చర్చి గాగిల్లాపూర్ సర్వే నంబర్ 214 లో అడ్డూ అదుపూ లేకుండా రెచ్చిపోతున్నారు కొందరు భూ కబ్జాదారులు. మదర్సా ఎదురుగా రహట్ అనే వ్యక్తి కబ్జాలు చేస్తుంటే... మదర్సా దాటినాక లల్లో అనే వ్యక్తి కబ్జాలు చేస్తూ అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. ఇక్కడి అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చినా స్థానిక రెవెన్యూ అధికారులు మాత్రం ఇప్పటికీ వీటిని కూల్చడం కానీ, కేసులు నమోదు చేయటం కానీ చేయటం లేదు. అందుకు కారణం ఏంటని స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా స్థానిక రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటే బాగుంటుంది.

## బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోండి



కుత్బుల్లాపూర్, నవతరం: జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో రెచ్చిపోతున్న బెల్ట్ షాపుల యజమానులు.. తెలంగాణ రాష్ట్రంలో అక్రమంగా మద్యం అమ్మకాలు నిషేధంలో ఉన్నా కూడా రోజు కూలీలను టార్గెట్ చేసుకుని... ఉద్దెర సైతం ఇస్తూ.. మందుబాబులను ప్రోత్సాహిస్తూ... బెల్ట్ షాపుల యజమానులు రోజురోజుకూ లక్షల రూపాయలు దండుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా కుత్బుల్లాపూర్ ఎక్సయిజ్ అధికారులు మాత్రం నెలవారీ మామూళ్లు అందితే చాలు అన్నట్టు వ్యవహరిస్తూ అటువైపు కూడా తొంగిచూడటం లేదు. వీరికి తోడు ఎక్సయిజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు సైతం తమ విధులను మర్చిపోతున్నారు. కనీసం లా అండ్ ఆర్డర్ పోలీసులైనా వీరిపై చర్యలు తీసుకుంటే బాగుంటుందని జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప, కూన మహాలక్ష్మి నగర్ పరిసర ప్రజలు కోరుకుంటున్నారు.

# చింతల్ కుంట ను మాయం చేస్తున్న వారిపై చర్యలేవి..?

- అక్రమ నిర్మాణదారులకు వంతపాడుతున్న స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు
- చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్న దుండిగల్ గండిమైసమ్మ మున్సిపల్ కమిషనర్

దుండిగల్, నవతరం: మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండల పరిధిలోని డి.పోచంపల్లి లోని చింతల్ కుంట లోని ఏఫ్టీఎల్, బఫర్ జోన్ లలో బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపడుతూ ఏకంగా చెరువునే మాయం చేసే పనిలో నిమగ్నమయ్యారు కొందరు రియల్ ఎస్టేట్ మాఫియా. గతంలో ఇదే చెరువు ఎఫ్.టీ.ఎల్ ఢ బఫర్ జోన్ లలోని భూములు మాయం చేస్తూ బద్రెష్ ఢ రమేష్ అనే వ్యక్తులు నిర్మాణాలు చేపట్టారు. ఆ సమయంలో బద్రెష్ నిర్మిస్తున్న నిర్మాణాన్ని పుట్టింగ్ లు వేసిన సమయంలో పిల్లర్ లను జెసీబీ సహాయంతో ఇక్కడి రెవిన్యూ, ఇరిగేషన్ ఢ మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. ఇరిగేషన్ అధికారుల ఫిర్యాదుతో క్రైం నంబర్ 0600/2023 తో స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు. ఇరిగేషన్ అధికారులు తమ వంతు బాధ్యతగా పోలీసులకు ఫిర్యాదు చేశారు కానీ రెవిన్యూ, మున్సిపల్ (టౌన్ ప్లానింగ్) అధికారులు మాత్రం ఇక్కడ వెలసిన అక్రమ నిర్మాణాలను ఏమీ చేయలేకపోయారు. అనంతరం బద్రెష్ ఢ రమేష్ నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలు మాత్రం పూర్తయ్యాయి. ఇందుకు ప్రధాన కారణం స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారుల్లో ఒకరైన తిరుపతి కారణమని స్థానిక ప్రజలు కోడై కొస్తున్నారు. అక్రమ నిర్మాణాల వద్ద కొన్ని లక్షల రూపాయలు దండుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారి దుండిగల్ గండిమైసమ్మ మిన్సిపాలిటీ పరిధిలో ఒక డిక్టేటర్ లా తయారాయ్యాడంటున్నారు అతని చేతికి లక్షలు


నేటివార్త
తెలుగు దినపత్రిక

చింతలకుంట 'చెరువు' మాయం!


- నోటీస్ ఇచ్చారు సరే... కూల్చివేతలు ఎక్కడ?
- చింతలకుంట చెరువు లో అక్రమ నిర్మాణాలు
- ఈ అక్రమ నిర్మాణానికి ఆజ్యం పోస్తున్న టౌన్ ప్లానింగ్ తిరుపతి
- డి పోచంపల్లిలో రెచ్చిపోతున్న రియల్ ఎస్టేట్ మాఫియా..

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 30(నేటి వార్త):
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అక్రమ నిర్మాణాలు, బహుళ అంతస్తుల భవనాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఎటువంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల బిల్డర్లు రోజురోజుకి రెచ్చిపోతున్నారు . దుండిగల్ మున్సిపల్ పరిధిలోని డి.పోచంపల్లిలో చింతలకుంట చెరువు అనుకోని బఫర్ జోన్ లోనే అక్రమ కట్టడాల జోరు సాగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. పట్టణ పరిసరాలల్లో కబ్జాల పరంపర కొనసాగుతూనే ఉంది. రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని చెపుతూ అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తున్నారు కొంతమంది రియల్ ఎస్టేట్ అక్రమార్కులు, నిబంధనలు అతిక్రమించి నిర్మాణాలు చేపడితే వాటిపై టౌన్ ప్లానింగ్, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు వాటిపై చర్యలు తీసుకోవాల్సిన ఉన్నాగాని ఈ బహుళ అంతస్తు నిర్మాణాలన పట్టించుకోవట్లేదని స్థానికులు చెబుతున్న మాట. గతంతో పోలిస్తే పట్టణ విస్తీర్ణం రోజురోజుకూ పెరుగుతోంది. దీంతో బహుళ అంతస్తుల భవనాల కట్టడాలు కూడా అంతే స్థాయిలో పెరిగిపోతున్నాయి. జీ ప్లస్ ఆపై కట్టడాలకు అనుమతులు లేవు, కానీ మున్సిపాలిటీ నుండి అనుమతులు ఉన్నాయని, స్థానిక టౌన్ ప్లానింగ్ అధికారులు పర్మిషన్లు ఇచ్చారని ఇంకొందరు ప్రచారం చేసుకుంటూ ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. పేద మధ్యతరగతి ప్రజలు చిన్నపాటి నిర్మాణాలు వారి ఇంటి ఆవరణలో చేపడితే నానా హడావుడి చేసి నోటీసులు అందించి, వాటిని కూల్చే వరకు నిద్రపోని మున్సిపల్ అధికార యంత్రాంగం ఆర్థికంగా పలుకుబడి ఉండి రాజకీయ నాయకుల అండదండలు ఉన్న బడాబాబులు నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాల,అక్రమ కట్టడాల విషయంలో మాత్రం మిన్నకుండిపోవడం పట్ల అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు టౌన్ ప్లానింగ్ కిందిస్థాయి సిబ్బంది ఆ అక్రమార్కుడితో కుమ్మక్కైనట్లు సమాచారం. ఈ విషయమై తిరుపతిను వివరణ కోరగా నోటీసులు ఇచ్చామని చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. ఈ అక్రమ నిర్మాణం పై అధికారులు ఎన్ని కేసులు పెడతారు, ఈ అక్రమ నిర్మాణాన్ని తొలగిస్తారో? లేదో? వేచి చూడాలి.


www.netivarthadaily.com
01 May 2024 - Page 9

ముట్టజెప్పిన నిర్మాణదారులు. స్టార్టింగ్ లోనే పిల్లర్లను సైతం వంచేసిన అధికారుల సమన్వయం చివరివరకు ఎందుకు లేకపోయింది...? ఇక్కడి ఈ రెండు నిర్మాణాలు ఎలా పూర్తయ్యాయి...? అనేది ఇక్కడి రెవిన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ ఢ పోలీస్ అధికారులకే తెలియాలి. ఇంత జరుగుతున్నా స్థానికంగా ఉన్న కౌన్సిలర్ ఏం చేస్తున్నారు...? మున్సిపల్ కమిషనర్ ఏం చేస్తున్నారు. ఒకసారి కేసు ఫైల్ అయిన తర్వాత నిర్మాణాలు పూర్తయ్యాయి...? అవినీతి అధికారుండగా ఏదైనా సాధ్యమేనంటున్నారు నిపుణులు. కేసు ఫైల్ చేసిన అధికారులు స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలు మాయం చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ లు నమోదు చేసి, అక్రమ నిర్మాణాలను సీజ్ చేయకుండా తమాషా చేస్తున్నారని ఇక్కడి ప్రజలు మండిపడుతున్నారు. గతంలో బద్రెష్ అనే అక్రమనిర్మాణదారుడు ఇక్కడి చింతల్ కుంట బఫర్ జోన్ పూర్తిగా లేకుండా చేస్తామని చాలా కాన్ఫిడెంట్ గా చెబుతూ కెమెరా కు చిక్కాడు. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. అయినా కొన్ని అవినీతి కుక్కలు వీరి బిల్డింగ్ పై చర్యలు తీసుకోకుండా నిజాయితీ గల అధికారులకు అడ్డం పడ్డాయి. ప్రస్తుతం కూకట్పల్లి లో అనేక భవన నిర్మాణాలు చేసిన ఓ బిల్డర్ ఇదే చింతల్ కుంట ఎఫ్.టీ.ఎల్. ఢ బఫర్ జోన్ లో మరో బహుళ అంతస్థుల భవన నిర్మాణానికి తెరలేపాడు. అయినా కూడా ఇక్కడి కొన్ని అవినీతి కుక్కలకు ఇవి కనపడవు. అంతేగా... అంతేగా... అంటూ తలూపడం తప్ప చేసేదేమీ లేదు. గతంలో నిజాంపేట మున్సిపాలిటీ లోని అనుమతుల్లేని కొన్ని వందల భవన నిర్మాణాలను సీజ్ చేసిన విషయం తెలిసిందే. మల్లంపేటలోని ఓ బిల్డర్ సర్వే నంబర్ 170 పక్కనున్న ఎఫ్.టీ.ఎల్. ఏరియాలో నిర్మిస్తున్న ఎనిమిది విల్లాలను స్థానిక ఆర్.డీ.వో. డెమోలిషన్ చేసిన సంగతి తెలిసిందే... అదే బిల్డర్ నిర్మిస్తున్న కొన్ని విల్లాలను అప్పటి దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సీజ్ చేసిన విషయం తెలిసిందే. మరి ఇప్పుడున్న ఇక్కడి కమిషనర్ కు ఇవన్నీ కనిపించడం లేదా...? లేక్ ప్రొటెక్షన్ అధికారులు ఏం చేస్తున్నారు. ఫార్మాలిటీ కొరకు కేసులు నమోదు చేసినా నిర్మాణాలు ఎందుకు డెమోలిషన్ చేయలేకపోతున్నారు. కొందరు దళారులు మధ్యలో చేరి కాసులకు కక్కుర్తి పడి కొందరు రాజకీయ నాయకులతో కుమ్మక్కై యదేచ్ఛగా నిర్మాణాలు పూర్తి అయ్యేలా ఇక్కడి భవన నిర్మాణదారులకు కొమ్ము కాస్తున్నారని ఇంటెలిజెన్స్ రిపోర్ట్. ఇకనైనా ఇక్కడ వెలసిన అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుని, తప్పుడు పత్రాలతో చెరువులు కబ్జా చేస్తున్నవారిపై పీడీ యాక్ట్ లు నమోదు చేసి చెరువులు, కుంటలు కాపాడి తర్వాతి తరాలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

గత ప్రభుత్వం లో ఇరిగేషన్ మినిస్టర్ గా పని చేసిన హరీష్ రావు గారు చెరువులు, కుంటలు కబ్జా చేసే వారిపై పీడీ యాక్ట్ లు నమోదు చేస్తామన్నారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా పనిచేస్తుందో చూడాలి.


12. Contents of the complaint / statement of the complainant or informant:

IN THE COURT OF HON'BLE VIII METROPOLITAN MAGISTRATE CYBERABAD AT MEDCHAL MEDCHAL DIST Honored, Occurred prior to 19.08.2023 at 1400 hours at FTL points R13, R14, R15 located at Chintal kunta, D. Pochampally and reported on 19.08.2023 at 1430 hours by the complainant T. Sarah D/o Anantha Rao, occ: AEE in Irrigation and CAD Department in which she stated that she is AEE of Irrigation and CAD Depatment and they observed illegal constructions in FTL and Buffer zone of Chintal kunta, DPochampally. On 19.08.2023, she along with Dy. Executive Enginner, Irrigation Division No. 3, Medchal in the presence of Revenue and Municipal staff marked the FTL coordinates on ground. On physical observation, it is noticed that two buildings are in progress which are purely in FTL area their details are 1)Bhadresh #8885639081, 2)Ramesh #9949719528 and she requested to take necessary action. Hence the FIR. Received on 19.08.2023 at 1430 hours As per the contents of the above complaint I registerd a case in Cr.No 600/2023 U/s 277, 427 IPC investigation entrusted to SI Rajesh Sd/- Station House officer, Dundigal PS. Copy submitted w/cs to: 1). The Commissioner of Police, Cyberabad for favour of information. 2).The DCP Balanagar Zone, Cyberabad for favour of information. 3). The ACP Petbasheerabad Division, Cyberabad for favour of information


FIRST INFORMATION REPORT
(Under Section 154 and 157 Cr.P.C)
T.S.P.M. Orders 470,500

1. District Cyberabad P.S. Dundigal Year 2023 FIR No. 600/2023 Date 19-08-2023
2. Acts & Section(s): 277,427 IPC
3. a) Occurrence of Offence: Day Saturday Date & Time From
   Date & Time To Prior To 19-08-2023 14:00:00 Time Period
   b) Information Received at P.S.: Date & Time 19-08-2023 14:30:00
   General Diary Reference: Entry No 38 Date & Time 19-08-2023 14:30:00
4. Type of Information: Written
5. Place of Occurrence:
   a) Distance and Direction From P.S.: 3.12km, West Beat No.
   b) Address Place FTL points R13, R14, R15 located at Chintal kunta, D. Pochampally Area/Mandal Dundigal Street/Village
   City/District Cyberabad State Telangana PIN
   c) In case, outside the limit of this Police Station, then
   Name of P.S. District
6. Complainant / Informant:
   a) Name T. Sarah
   b) Father's /Husband's Name Anantha Rao
   c) Date/Year of Birth Age Years
   d) Nationality India e) Caste
   f) Passport No Date of Issue Place of Issue
   g) Occupation Govt. official Gazetted Mobile No. 9391025583
   h) Address House No Area/Mandal Gandimaisamma Dundigal Street/Village
   City/District MEDCHAL MALKAJGIRI State TELANGANA PIN
7. Details of known/suspected/unknown accused with full particulars:
   Serial No : 1
   a) Name Bhadresh
   b) Father's /Husband's Name
   c) Occupation d) Caste e) Gender Male
   f) Age Nationality India
   g) Address
   House No Street/Village Area/Mandal
   City/District State PIN
   h) Phone(Off) Phone(Resi) Cell No 8885639081
   i) Email
   Serial No : 2
   a) Name Ramesh
   b) Father's /Husband's Name
   c) Occupation d) Caste e) Gender Male
   f) Age Nationality India

నవతరం
నేటితరం కోసం...



# సెలవు రోజున యథేచ్ఛగా అక్రమ రవాణా!

**- హోలీ వేల మట్టి మాఫియా రంగుల ఆట**
**- వినాయకపురం నుంచి అశ్వారావుపేటకు మట్టి, గ్రావెల్ తరలింపు**
**- కొత్త కౌన్సిలర్ కనుసన్నల్లోనే దందా?**
**- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న రెవెన్యూ, మైనింగ్ అధికారులు**
**- అసలు వీరికి సెలవు ఉందా? బాధ్యత లేదా?**




నవతరం ప్రతినిధి ఖమ్మం భద్రాద్రి జిల్లా లోకం మొత్తం రంగుల పండుగ హోలీ వేడుకల్లో మునిగితేలుతుంటే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని మట్టి మాఫియా మాత్రం 'సెలవు'ను పెట్టుబడిగా మార్చుకుంది. వినాయకపురం నుంచి అశ్వారావుపేటకు సాగుతున్న అక్రమ మట్టి, గ్రావెల్ రవాణా పర్వం నేడు పరాకాష్టకు చేరింది. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో ఒక ప్రజాప్రతినిధి (కౌన్సిలర్) స్వయంగా ఈ అక్రమ దందాను నడిపిస్తుండటం ఇప్పుడు నియోజకవర్గంలో పెను సంచలనంగా మారింది.

సెలవు రోజున నిఘా ఏది? అధికారుల బాధ్యత లేదా?

సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాలకు హోలీ వంటి పండుగ దినాల్లో సెలవు ఉండవచ్చు. కానీ, చట్టాన్ని రక్షించాల్సిన రెవెన్యూ (కార్యాలయం) మరియు మైనింగ్ శాఖల విధుల్లో కొన్ని కఠినమైన నిబంధనలు ఉన్నాయి.

**ప్రజలు అడుగుతున్న ప్రశ్నలివే:**

24/7 డ్యూటీ నిబంధన: రెవెన్యూ సిబ్బంది మరియు తహశీల్దార్ కేవలం ఆఫీసు గంటలకే పరిమితం కాదు. ప్రభుత్వ ఖనిజ సంపద (మట్టి, ఇసుక, గ్రావెల్) దోపిడీకి గురవుతున్నప్పుడు, అది సెలవు రోజైనా, అర్ధరాత్రి అయినా సరే.. అడ్డుకోవాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది.

ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నిద్రపోతోందా?: మైనింగ్ శాఖకు చెందిన 'ఫ్లయింగ్ స్క్వాడ్స్' పండుగ రోజుల్లోనే అక్రమార్కులు రెచ్చిపోతారని తెలిసి కూడా గస్తీ నిర్వహించకపోవడం వెనుక ఉన్న మర్మమేమిటి?

కౌన్సిలర్ భయమా? లేక వాటాలా?: ఒక కొత్త కౌన్సిలర్ యథేచ్ఛగా మట్టి తోలకాలు జరుపుతుంటే, అధికారులు తమకేమీ తెలియనట్లు సెలవు సాకుతో ఇళ్లలో కూర్చోవడం వెనుక భారీగా చేతులు






మారాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

"ప్రభుత్వ కార్యాలయానికి సెలవు ఉండవచ్చు గానీ.. అక్రమ రవాణాను అరికట్టాల్సిన బాధ్యతకు సెలవు ఉండదు." ఈ విషయాన్ని రెవెన్యూ, మైనింగ్ అధికారులు మర్చిపోయారా? లేక మట్టి మాఫియాతో కుమ్మక్కయ్యారా?

**మున్సిపాలిటీలో కొత్త దందా!**

అశ్వారావుపేట మున్సిపాలిటీగా మారిన తర్వాత అభివృద్ధి జరుగుతుందని ఆశిస్తే, కొందరు ప్రజాప్రతినిధులు మాత్రం పర్యావరణాన్ని గుల్ల చేస్తున్నారు. వినాయకపురం శివారు ప్రాంతాల నుండి ట్రాక్టర్ల కొద్దీ మట్టిని అక్రమంగా తరలిస్తూ కాసుల వేటలో పడ్డారు. అధికారుల పట్టించుకోని తనం చూస్తుంటే, అక్రమార్కులకు వారే రాచబాటలు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది.

ప్రజా ఆగ్రహం – కలెక్టర్ గారు స్పందిస్తారా? వినాయకపురం వాసులు ఈ అక్రమ రవాణాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సెలవు రోజున కూడా బాధ్యతగా పనిచేయాల్సిన రెవెన్యూ యంత్రాంగం మరియు మైనింగ్ శాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణం. జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, వినాయకపురంలో జరుగుతున్న ఈ అక్రమ మట్టి తోలకాలను నిలిపివేయాలని, దీని వెనుక ఉన్న సదరు కౌన్సిలర్‌పై మరియు విధుల్లో నిర్లక్ష్యం వహించిన





అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని 'నవతరం' డిమాండ్ చేస్తోంది.

**నేటి ప్రశ్న: అధికార బలంతో ప్రకృతిని** దోచుకుంటుంటే అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఇది పండుగ సెలవా? లేక అక్రమార్కులకు ఇచ్చిన లైసెన్సా?

## షేక్ నసీర్ కు ఇరవై ఏండ్ల జైలు

**● పాపం పండిన లవ్ జీహాదీ అరాచకాలు**
**● భార్య ఉండగానే... మైనర్ బాలికపై కన్నేసిన మొహమ్మద్ షేక్**
**● బాలికపై అత్యాచారం కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష**

దుండిగల్, నవతరం: మైనర్ బాలికను అపహరించి ఆరు నెలల పాటు నిర్బంధించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు సైబరాబాద్ డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి తెలిపారు.వివరాల్లోకి వెళ్తే... దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన షేక్ నసీర్ అలియాస్ అహ్మద్ (35), స్వస్థలం వికార్‌బాద్ జిల్లా, ప్రస్తుతం దుండిగల్ నివాసి, 2021 అక్టోబర్ 29న మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఉన్న మైనర్ బాలికను బెదిరించి అపహరించాడు. బాలిక ఇంట్లో కనిపించకపోవడంతో ఆమె తండ్రి అక్టోబర్ 30న దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, క్రైమ్ నం. 1016/2021గా సెక్షన్ 363 ఐపీసీ కింద కేసు నమోదు చేశారు.

దర్యాప్తులో నిందితుడు బాలికను ముంబైకు తీసుకెళ్లి సుమారు ఆరు నెలల పాటు ఒక గదిలో నిర్బంధించి పలుమార్లు అత్యాచారం చేసినట్లు వెలుగులోకి వచ్చింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా ఐపీసీ సెక్షన్లు 376(2)(అ), 344, 506తో పాటు పోక్సో చట్టం సెక్షన్ 5(శ్రీ) తీ/ష 6లను చేర్చారు.

నిందితుడిని 11.05.2022 న అరెస్ట్ చేసి, పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి కింది విధంగా శిక్ష విధించింది

● పోక్సో చట్టం సెక్షన్ 5(శ్రీ) తీ/ష 6 కింద 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.5,000 జరిమానా
● ఐపీసీ సెక్షన్ 363 కింద 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.2,000 జరిమానా
● ఐపీసీ సెక్షన్ 344 కింద 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.1,000 జరిమానా.
●ఐపీసీ సెక్షన్ 506 కింద 1 సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.500 జరిమానా.

అదనంగా బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని కోర్టు ఆదేశించింది. పోక్సో కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు, సాక్ష్యాధారాల సమగ్ర సమర్పణతో నిందితుడికి కఠిన శిక్ష పడేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులను డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి అభినందించారు. మహిళలు, బాలికల భద్రతకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## హోలీ పండుగను పురస్కరించుకొని రంగులు పంపిణీ చేసిన కొలుకుల జైహింద్



జగద్గిరిగుట్ట, నవతరం: హోలీ పండుగ పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ మంగళవారం మగ్దుంనగర్ లోని కార్యాలయం వద్ద స్థానిక పిల్లలకు ఉచితంగా రంగుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జై హింద్ మాట్లాడుతూ కుల మతాలకతీతంగా హోలీ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు. విషపూరితమైన రసాయనాలను వాడకుండా సాధారణ రంగులను మాత్రమే చల్లుకొని ఆరోగ్యకరంగా వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శేషారెడ్డి. రాయి విగ్నేష్. సాయిలు యాదవ్. సునీల్ రెడ్డి మైలారం రాజు. కొలుకుల కార్తీక్. శ్రీకాంత్. పాల్గొన్నారు.

# "ప్రేమ"తో.. ఉన్నత శిఖరాలకు..!!

**డా. నర్సింలు ఎల్లంపల్లి, సీనియర్ జర్నలిస్ట్**

వర్షానికి తడిసిన మట్టి రోడ్డు. అడుగులో అడుగు వేసుకుంటూ వస్తోంది ఓ నాలుగేళ్ల చిన్నారి. అకస్మాత్తుగా కాలు మట్టిలో కూరుకుపోయింది. ఇంకేముంది భుజానికి ఉన్న పుస్తకాల బ్యాగ్‌తోపాటు తానూ కింద పడింది. ఒకవైపు కన్నీళ్లు ఉబికి వస్తున్నాయి. అయినాసరే తేరుకుంది. అసలే స్కూల్‌కి మొదటి రోజు. ఎట్టకేలకు పాఠశాలకు చేరుకుంది. ఆ చిన్నారిని చూసిన హెడ్ మాస్టర్ ఆశ్చర్యపోయారు. 'పట్టుదల అంటే ఇలా ఉండాలి. నువ్వు లీడర్ అవుతావు' అంటూ కితాబిచ్చారు. ఆయన మాటలు ఇప్పుడు అక్షర సత్యాలయ్యాయి. ఆ అమ్మాయే తెలుగు రాష్ట్రాల్లో అతి తక్కువ కాలంలో డీఎస్పీ నుంచి ఐపీఎస్‌గా పదోన్నతి పొందింది. అచీవర్స్ స్టోరీస్ సగర్వంగా అందిస్తున్న ఐపీఎస్ అధికారి బడుగుల సుమతి సక్సెస్ స్టోరీ..

సుమతి.. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర లేని పోలీస్ అధికారి. వరంగల్‌లో తొలి పోస్టింగ్‌లోనే పోలీస్ అంటే ఎలా ఉండాలో చూపిన ధీశాలి. స్నేహితులు టైగర్‌గా పిలుచుకుంటారు. ఎంతో మంది బాధితులకు ఆమే ఆపన్న హస్తం. ఆమె గుమ్మం తొక్కితే న్యాయం దక్కుతుందన్నది ప్రజలకున్న భరోసా. సామాన్యుల పోలీస్ ఆమె. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటారు. ఎంతటి ప్రెషర్ వచ్చినా ధర్మాన్ని వీడరు. బాధితులను చూస్తే చలించిపోతారు. ఆమెను చూసి స్ఫూర్తి పొంది ఎందరో పోలీసులయ్యారు. పైకి గంభీరంగా ఉన్నా మనసు వెన్న. మహబూబ్ నగర్ జిల్లా ఆలంపూర్ తాలూకా కలుగోట్ల సుమతి స్వస్థలం. ఆమె తండ్రి 300 ఎకరాల ఆసామి తిరుపతి రెడ్డి. దాన, ధర్మాలు చేయడంలో ఆయన ఎప్పుడూ ముందుండేవారు. సుమతికి అన్న, అక్క, ఇద్దరు చెల్లెల్లు. ఆయనకు డబ్బు చింతన లేదు. అసలే పంటలు అంతంత మాత్రంగా పండేవి. నడక దారిలో శ్రీశైలం వేళ్లే శివ భక్తులకు ఉగాది సమయంలో ఓ వారంపాటు రోజూ వందలాది మందికి అన్నదానం చేసేవారు. ఏడాది పొడవునా శ్రమించగా వచ్చిన ఆదాయం కాస్తా దాన ధర్మాలకే ఖర్చయ్యేది. పిల్లల కోసం ఆయన ఏమీ దాచలేదు. అయితే పిల్లలు చదువుకుంటేనే భవిష్యత్ బాగుంటుందని భావించింది సుమతి తల్లి. ఊర్లో స్కూల్ లేకపోవడంతో కర్నూలులో హాస్టల్‌లో ఉంచి మరీ చదివించింది. పాడి ద్వారా వచ్చిన డబ్బులను ఒక్కో రూపాయి పోగుచేసి పిల్లల ఫీజులకు కట్టేది. ఎల్‌కేజీ నుంచే సుమతి హాస్టల్ ఉండాల్సి వచ్చింది. ఇష్టం లేకున్నా బలవంతంగా ఆమెను పంపారు. మూడో తరగతి వచ్చేసరికి వారి కుటుంబం కర్నూలుకు మారింది. తాను ఏడవ తరగతిలో ఉండగా తిరిగి సొంత ఊరికి మకాం మార్చారు. అప్పుడు బంధువుల ఇంట్లో ఉండి చదువుకుంది. ఇంటర్ నిమ్మకూరు రెసిడెన్షియల్ కాలేజీలో పూర్తి చేసింది. మొత్తం 33 మంది విద్యార్థులకుగాను 31 మంది మెడిసిన్‌లో చేరారు. కాలేజీ టాపర్ అయినప్పటికీ సుమతి మాత్రం డిగ్రీ అగ్రికల్చర్ ఎంచుకున్నారు. 2000 సంవత్సరంలో గ్రూప్--1 సెకండ్ టాపర్‌గా నిలిచి డీఎస్పీగా ఎంపికయ్యారు. చిన్ననాటి నుంచి ఉన్న పట్టుదలే ఆమెకు ఈ విజయాన్ని తెచ్చిపెట్టింది. 2007లో ఐపీఎస్‌గా పదోన్నతి సాధించారు. ఆరేళ్ల సర్వీసుకే ఒక గ్రూప్--1 అధికారి ఐపీఎస్ కావడం తెలుగు రాష్ట్రాల్లో అదే తొలిసారి. ఇప్పటికీ ఈ రికార్డు ఆమె పేరునే ఉంది. విధి నిర్వహణలో ఆమె చూపిన ప్రతిభ కారణంగానే ఈ గౌరవం దక్కింది. సైబర్ క్రైమ్స్ విభాగానికి వన్నె తెచ్చారు. ఎంతో మంది సైబర్ నేరగాళ్లను బోనులో నిలబెట్టారు.

ముందు నుంచి సుమతి చాలా యాక్టివ్. అందరితో కలిసిపోయేది. ఇంట్లో కూలీలతో కలిసి పనిచేసేది. సుమతమ్మ పెద్ద పోలీసాఫీసరో, కలెక్టరో అవుతుందని ఊర్లోవాళ్లు అనేవారు. తన లక్ష్యమూ ఎప్పుడూ ఉన్నతంగా ఉండేది. క్లాస్‌లో తానే లీడర్. అన్నింటా ముందుండేది. ఆటలైనా, చదువులైనా మొదటి స్థానం రావాల్సిందే. 1998లో డిగ్రీ పూర్తి అయిన వెంటనే గ్రూప్స్ కోచింగ్‌కు హైదరాబాద్ పయనమైంది. ఉన్నత విద్యాశాఖలో పనిచేస్తున్న వసంత అనే అధికారి బస్‌లో పరిచయమైంది. గ్రూప్స్ సాధించాలన్న లక్ష్యంతో భాగ్యనగరికి వెళ్తున్నానని చెప్పిన సుమతి మాటలకు ఆమె ముగ్ధురాలైంది. ఇంటికి ఆహ్వానించి మరీ మంచి కోచింగ్ సెంటర్‌తోపాటు హాస్టల్ వెతికి పెట్టింది. రెండేళ్లు పుస్తకమే ప్రపంచంగా శ్రమించి గ్రూప్--1 సాధించింది సుమతి.

చిన్ననాటి నుంచి సుమతి చాలా మొండిగా ఉండేది. ఆ మొండి తనమే కష్టాలను ఎదిరించేలా చేసిందని అంటారామె. 'ఇంటర్‌లో ఉన్నప్పుడు హాస్టల్‌కు వెళ్లేందుకు పయనమయ్యాను. విజయవాడలో దిగేసరికి రాత్రి 9 అయింది. అక్కడి పరిస్థితి



చూసి అమ్మాయిలకు రక్షణ లేదని భావించాను. ఒక్క క్షణం కూడా ఉండొద్దని నిర్ణయించుకుని బస్ ఎక్కాను. నిమ్మకూరుకు చేరుకునే సరికి రాత్రి 12 అయింది. హైవే నుంచి ఊర్లోకి 1.5 కిలోమీటర్లు నడవాలి. రోడ్డుపైన తాగుబోతులు ఉండనే ఉన్నారు. అయితే బతుకుతాను. లేదంటే చస్తాను అని మనసులో ధైర్యం తెచ్చుకుని నడక సాగించా. ప్రిన్సిపల్ ఇంటికి చేరుకున్నాను. నా ధైర్యాన్ని చూసి ఆయన చాలా మెచ్చుకున్నారు' అని అప్పటి రోజులను గుర్తు చేసుకున్నారు సుమతి. వరంగల్‌లో డీఎస్పీగా తొలి పోస్టింగ్‌లోనే రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించారు. నేరగాళ్లకు సింహ స్వప్నంగా నిలిచారు. క్రమశిక్షణ తప్పిన పోలీసులనూ దారిలోకి తెచ్చారు. ధర్మాన్ని వీడవద్దన్న తన నానమ్మ మాటలను గుర్తు చేసుకుంటారు సుమతి. డిగ్రీ క్లాస్‌మేట్ శ్రీనాథ్ రాజుని ప్రేమ వివాహం చేసుకున్నారు సుమతి. "16 ఏళ్ల సర్వీసులో ఏనాడూ శ్రీనాథ్ నా నుంచి సాయం ఆశించలేదు. పైరవీలు చేయలేదు. నా మనసుని దగ్గరగా చూస్తారు. నేను చెప్పకపోయినా నా మనసుని అర్థం చేసుకుని భుజం తడతారు. అయితే చాలాసార్లు ఇద్దరు పిల్లలను వదిలేసి వెళ్లాల్సి వచ్చేది. కొన్ని సందర్భాల్లో మేం మాట్లాడుకునే అవకాశమూ వచ్చేది కాదు. నా కోసం ఆయన కెరీర్‌ను వదులుకున్నారు. నాలాంటి అమ్మాయి ప్రేమ పెళ్లి చేసుకుంటుందని ఎవరూ ఊహించలేదు" అని నవ్వుతూ చెప్పారు. మనసులో సంకల్పం ఉండాలిగానీ ఎదైనా సాధించొచ్చని అంటారామె.

Owned and Published by Sirigiri Varadaraju, RNI No: APTEL/2018/76747, Dr. Narsimlu Yellampally - Bureau Chief, Telangana, 9618907705, email: navataramtelugudaily@gmail.com, Telangana State Corporate Office: Plot No. A/9, Phase -1, Alwyn Colony, Kukatpally, Hyderabad - 72, Telangana, India. website: https://navatharam.com